www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -169 శుక్రవారం 30 ఆగష్టు 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

## జగదీశ్ రెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



ఓటుకు నోటు కేసు. ట్రయల్‌పై అనుమానాలు వ్యక్తం చేసిన జగదీశ్ రెడ్డి

అపోహలతో విచారణను బదిలీ చేయలేమన్న సుప్రీంకోర్టు

అనుమానాల నివృత్తికి స్వతంత్ర ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు వెల్లడి 2లో.

## హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే

# చర్యలు తప్పవు

### సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక



కొంతమంది హైడ్రా పేరుతో బెదిరిస్తున్నట్లుగా ఫిర్యాదులు వచ్చాయన్న సీఎం

గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డం పెట్టుకొని బెదిరిస్తున్నట్లు తెలిసిందని వ్యాఖ్య

వసూళ్లకు పాల్పడేవారిపై దృష్టి సారించాలని విజిలెన్స్‌కు సీఎం ఆదేశాలు

హైదరాబాద్,ఆగస్టు 29,ప్రజావినికిడి:
హైడ్రా పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టి వార్నింగ్ ఇచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ... హైడ్రా పేరుతో కొంతమంది అధికారులు సామాన్యులను బెదిరింపులకు గురి చేస్తున్నట్లుగా ఫిర్యాదులు అందాయన్నారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లుగా తన దృష్టికి వచ్చిందన్నారు.
గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డం పెట్టుకొని బెదిరిస్తున్నట్లుగా తెలిసిందన్నారు. అలాంటి వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమాయకులను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏసీబీ, విజిలెన్స్‌కు ఆదేశాలు జారీ చేశారు.

## సబ్‌ప్లాన్ అమలుకు

# యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

పూర్తి స్థాయిలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు

దళిత గిరిజన జీవితాల్లో మార్పు వచ్చేలా చర్యలు

ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



హైదరాబాద్,
ఆగస్టు 29,ప్రజావినికిడి:
ఎస్సీ ఎస్టీల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని వంద శాతం పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు- ప్రణాళికల గురించి వివిధ శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చిన స్ఫూర్తిని కొనసాగించే విధంగా అధికారుల పని విధానం ఉండాలని దశ దిశా నిర్దేశం చేశారు. అన్ని శాఖల్లో ఉన్న అధికారులు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అర్థం చేసుకొని చట్టం ప్రకారం వారి నిధులను వారికే ఖర్చు పెట్టాలని సూచించారు.
మిగతాది 2లో...

## కవితకు బెయిల్ పై వ్యాఖ్య..

## రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

బీజేపీ, బీఆర్ఎస్ ఒప్పందం వల్లే

కవితకు బెయిల్ వచ్చిందన్న సీఎం

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టిన సుప్రీంకోర్టు

తాము అంతరాత్మ ప్రకారమే విధులు నిర్వహిస్తామన్న కోర్టు



2 లో

## ఫాంహౌస్ లో భావోద్వేగం...

కవితను ఆప్యాయంగా హత్తుకున్న కేసీఆర్

బెయిల్ పై తీహార్ జైలు నుంచి బయటకు వచ్చిన కవిత

ఫాంహౌస్ లో తండ్రి పాదాలకు నమస్కరించిన కవిత

కవిత రాకతో కోలాహలంగా ఫాంహౌస్





## విద్యుత్ వినియోగం రికార్డ్ స్థాయికి

విద్యుత్ వినియోగం గరిష్ఠానికి చేరుకుందన్న ట్రాన్స్‌కో సీఎండీ

ఈ సీజన్‌లో 15,573 మెగావాట్లకు విద్యుత్ వినియోగం పెరిగినట్లు వెల్లడి

గత ఏడాదితో పోలిస్తే 5.11 శాతం అధికమని వెల్లడి 2లో.

## విజయవంతంగా ముగిసిన గవర్నర్ పర్యటన

### వీడుకోలు తెలిపిన జిల్లా ఉన్నత అధికారులు

వరంగల్ ఆగస్టు 29,ప్రజావినికిడి:
వరంగల్, హనుమకొండ జిల్లాల పర్యటన ముగించుకుని జనగామ జిల్లా పర్యటనకు వెళ్తుండగా వరంగల్ ఎన్ఐటి అతిథి గృహం వద్ద రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా దేవి, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా గురువారం వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. జనగామ జిల్లా పర్యటనకు వెళ్తున్న క్రమంలో పోలీసులు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం బయలుదేరిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హన్మకొండ, వరంగల్ జిల్లాల్లో గవర్నర్ పర్యటన విజయవంతానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు , జిల్లా యంత్రాంగానికి, మీడియా ప్రతినిధులకు, ప్రతీ ఒక్కరికీ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా దేవి, పి. ప్రావీణ్యలు కృతజ్ఞతలు తెలిపారు. అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఆర్డీఓలు వెంకటేష్, డాక్టర్ కె.నారాయణ, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.







2లో.

## హైడ్రాకు మరిన్ని అధికారాలు

అప్పగింత దిశగా ప్రభుత్వం

ఉన్నతస్థాయి సమీక్షలో

సిఎస్ శాంతి కుమారి

# సబ్‌ప్లాన్ అమలుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి)
ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సీరియస్ గా అమలు చేయడానికి ఉన్నత అధికారులు సాధ్య సాధ్యాలను దృష్టిలో పెట్టుకొని మేధోమధనం చేసి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశాన్ని అమలు చేసి దళిత గిరిజన జీవితాల్లో మార్పు తీసుకువస్తేనే ఆ చట్టానికి అర్థం, పరమార్థం ఉంటుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి సబ్ ఎ÷-లాన్ చట్టాన్ని ఎంత సీరియస్ గా అమలు చేయాలో ఉన్నత అధికారులు మనసుపెట్టి ఆలోచన చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి యాక్షన్ ప్లాన్ తయారు చేసిన తర్వాత అన్ని శాఖల అధికారులకు నిధుల కేటాయింపు, ఖర్చు పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించే విషయంలో అధికారులు విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి కేటాయించాలని తర్వాత కమ్యూనిటీ హాల్స్ అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణాల కోసం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ ఎస్టీల భూములను అభివృద్ధి చేయడానికి ఇందిరా జల ప్రభ పథకం అమలు కోసం అధికారులు యాక్షన్ ఎ÷-లాన్ తయారు చేయాలని సూచించారు. మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు దళిత, గిరిజనుల వ్యవసాయం కోసం కావలసిన నీటి వనరులను సమకూర్చడానికి బోర్లు వేయించాలని, భూగర్భ జలాలు పెరగడానికి చెక్ డ్యాముల నిర్మాణం చేయాలని చెప్పారు. పోడు సాగు చేసుకునే ఆదివాసి రైతులకు ఆదాయం వచ్చే విధంగా , అడవిని కాపాడుకునే విధంగా ఫామ్ ఆయిల్, పండ్ల తోటల పెంపకం, అంతర్గత పంటల సాగుకు డిజైన్ చేయాలని సూచించారు. అడవి ? ఆదాయం రెండు ఉండే విధంగా కొత్త పథకాలను తీసుకురావాలని సూచించారు. స్థానికులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కేటాయింపు, నిధుల ఖర్చు గురించి అధికారులను అడిగి ఆరా తీశారు. గతం మాదిరిగా కాకుండా ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ చట్టం ప్రకారంగా 24 శాతం నిధులు ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కోసం ఖర్చు పెట్టడానికి అధికారులు కచ్చితంగా దృష్టి సారించాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన తర్వాత ప్రతినెల సబ్ ఎ÷-లాన్ చట్టం అమలు, నిధుల వ్యయంపై శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆర్థిక శాఖ నుంచి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా, ఎనర్జీ సెక్రెటరీ రోనాల్డ్ రోస్, సోషల్ వెల్ఫేర్ కమిషనర్ శ్రీదేవి, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి గౌతమ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హైడ్రాకు మరిన్ని అధికారాలు

హైదరాబాద్, ఆగస్టు 29,ప్రజావినికిడి:
ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైడ్రాకు అప్పగించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్టు సిఎస్ శాంతికుమారి తెలిపారు. చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై గత కొన్ని రోజులుగా రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా,ఓ.ఆర్.ఆర్ పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో పాటు అన్ని చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై చర్చించారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆస్తుల పరిరక్షణకై హైడ్రాకు మరిన్ని అధికారులను,సిబ్బందిని అప్పగించేందుకు చేపట్టాల్సిన్న చర్యలపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంటలీజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ అడ్వకెట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, ఎసిబి డైరెక్టర్ తరణ్ జోషి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్




మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపుపై ప్రస్తుతం నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీ, పురపాలక శాఖ, పంచాయితీ రాజ్, వాల్టా తదితర విభాగాలు వేర్వేరుగా నోటీసులు జారీ చేస్తున్నారని, దీనిని నివారించటానికి, ఓ.ఆర్.ఆర్.పరిధిలో అన్ని విధాలా ఆక్రమణల తొలగింపు నోటీసులను హైడ్రా ద్వారానే చేపట్టేందుకు విధి విధానాలు ఖరారు చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. జీ.హెచ్,ఎంసీ, ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ ఆక్ట్, వాల్టా చట్టం, నీటిపారుదల శాఖ చట్టాల ద్వారా జారి చేసే అన్ని రకాల నోటీసులు, తొలగింపులన్నీ పూర్తిగా ఒకే విభాగం హైడ్రా పరిధిలోకి తేనున్నట్టు వివరించారు. హైడ్రాకు కావాల్సిన అదనపు అధికారులు, సిబ్బందిని త్వరలోనే కేటాయించనున్నట్టు తెలిపారు. ఎఫ్.టీ.ఎల్, నాలా ఎంక్రోచ్మెంట్, , ప్రభుత్వ కాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణ లను హైడ్రా పరిధిలోకి తేనున్నామని చెప్పారు. గండిపేట, హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జల మండలి నుండి హైడ్రా పరిధిలోకి తేనున్నామని వెల్లడించారు. హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాట య్యాయని, వీటిని మరింత బలోపేతం చేయడానికి కావాల్సిన పోలీస్, సర్వే, నీటిపారుదల శాఖల నుండి అధికారులు, సిబ్బందిని త్వరితగతిన కేటాయించనున్నట్టు సి.ఎస్. తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి జిలా కలెక్టర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లు పాల్గొన్నారు.

# హైడ్రాకు రూ.25 లక్షల ఎంపీ లాడ్స్ నిధులు..

## చెక్కును అందజేసిన ఎంపీ అనిల్..

హైదరాబాద్, ఆగస్టు 29,ప్రజావినికిడి:
ఆగష్టు 29:నగరంలో చెరువులు,కుంటలను ఆక్రమించి అక్రమ కట్టడాలకు తెర లేపిన అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తోంది హైడ్రా.ఏ వైపు నుంచి వచ్చి ఏ కట్టడం కూల్చివేస్తుందోనని భయపడిపోతున్నారు. కొందరు.అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న హైడ్రాకు మద్దతుగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ నిధులు అందజేశారు. ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ. 25 లక్షలు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ అనిల్ కుమార్.. హైడ్రా పనితీరు బాగుందని,హైడ్రా మరింత చురుకుగా పని చేయాలని ఆకాంక్షించారు.హైదరాబాద్ నగరంలోని చెరువులను కాపాడేందుకే సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేశారని ఎంపీ పేర్కొన్నారు.పదేళ్లు అధికారంలో ఉన్న



కేసీఆర్.. హైదరాబాద్ మహానగరంగా తీర్చిదిద్దుతామన్నారని కానీ అందుకు విరుద్ధంగా చేశారని విమర్శించారు.కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లోని చెరువులన్నీ కబ్జాకు గురయ్యాయన్నారు. కనీసం ఒక్క చెరువును కూడా కాపాడలేకపోయారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి భవిష్యత్ తరాల గురించి ఆలోచించి.. హైదరాబాద్ సస్యశ్యామలంగా ఉండాలని కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు. రాజకీయాల కోసం హైడ్రా అని కొందరు విమర్శలు చేస్తున్నారని.. ఇది హైదరాబాద్ అభివృద్ధి కోసం చేస్తున్నారని ఎంపీ స్పష్టం చేశారు. దేశంలోని అనేక నగరాల్లో నీటి కొరత ఏర్పడుతుందని.. అలాంటి ఇబ్బందులు హైదరాబాద్‌లో రావొద్దనే ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందన్నారు ఎంపీ. పదేళ్ల క్రితం నగరంలో అనేక చెరువులు నిండు కుండ మాదిరిగా ఉండేవన్నారు.అక్రమ కట్టడాలు చేపట్టిన వారు ఎవరైనా హైడ్రా వదిలిపెట్టదని ఎంపీ అనిల్ కుమార్ వ్యాఖ్యానించారు.డ్రగ్స్ నివారణ విషయంలో కూడా సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. హైడ్రాను ఇతర జిల్లాలలో కూడా అమలు చేయాలనే వినతులు ప్రభుత్వానికి అందుతున్నాయని.. జిల్లాలకు హైడ్రా విస్తరించాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. హైడ్రాకు పూర్తి మద్దతు ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకులు పల్లం రాజు సోదరుడు ఇంటికి కూడా కూల్చివేశామని ఎంపీ అనిల్ గుర్తు చేశారు..

# తెలంగాణతో పాటు మరో 6 రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాల కలకలం

హైదరాబాద్, ఆగస్టు 29,ప్రజావినికిడి:
దేశ రక్షణ శాఖకు సంబంధించిన రహస్యాలను పాకిస్తాన్ గూఢచర్య సంస్థ సాయంతో లీక్ చేస్తున్నారన్న ఆరోపణలపై నమోదైన కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ పాన్ ఇండియా లెవెల్‌లో సోదాలు నిర్వహించింది. తెలంగాణతో పాటు గుజరాత్, కర్ణాటక, కేరళ, ఉత్తర ప్రదేశ్, బిహార్, హర్యానాలోని మొత్తం 16 ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు చేపట్టింది. బుధవారం జరిపిన ఈ సోదాలపై గురువారం ఎన్ఐఏ ప్రకటన విడుదల చేసింది. ఈ తనిఖీల్లో 22 మొబైల్ ఫోన్లు, సెన్సిటివ్ సమాచారం కలిగిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. భారత నౌకా దళానికి చెందిన సున్నితమైన కీలక సమాచారాన్ని తెలుసుకునేందుకు శత్రుదేశం పన్నిన కుట్ర 2021లో వెలుగు చూసింది. దీనిపై




పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనంతర 2023 నుంచి ఎన్ఐఏ ఈ కేసును విచారిస్తుండగా ఇప్పటికే పలు అనుబంధ చార్జిషీట్లు కూడా దాఖలు చేసింది.2023 జులై 19న పరారీలో ఉన్న పాకిస్తాన్ కు చెందిన మీర్ బాలాజ్ ఖాన్ తో సహా ఇద్దరు నిందితులపై చార్జిషీట్ దాఖలు చేసింది. మీర్ బాలాజ్ ఖాన్ అరెస్ట్ అయిన నిందితుడు ఆకాష్ సోలంకితో కలిసి గూఢచర్యం రాకెట్ లో పాల్గొన్నట్లు ఎన్ఐఏ దర్యాప్తులో వెల్లడైంది. ఆ తర్వాత 2023 నవంబర్ 6న నమ్మోహన్ సురేంద్ర పాండా, అల్వెన్ అనే మరో ఇద్దరు నిందితులపై ఎన్ఐఏ అనుబంధ చార్జిషీట్ దాఖలు చేసింది. వీరిలో పాండా అరెస్ట్ కాగా పాకిస్థానీ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్ అల్వెన్ పరారీలో ఉన్నాడు. మే 2024లో పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌లతో కలిసి కుట్ర పన్నుతున్న మరో నిందితుడు అమన్ సలీం షేక్‌పై అనుబంధ చార్జిషీట్ దాఖలు చేసింది. సంచలనం సృష్టించిన ఈ కేసులో విచారణ కొనసాగుతోంది.

# తెలంగాణలో డిస్కంలో రికార్డ్ స్థాయికి విద్యుత్ వినియోగం

హైదరాబాద్,ఆగస్టు 29,ప్రజావినికిడి:తెలంగాణ డిస్కంలో విద్యుత్ వినియోగం రికార్డ్ స్థాయికి చేరుకుంది. ఈరోజు ఉదయం ఏడున్నర గంటలకు విద్యుత్ వినియోగం గరిష్ఠానికి చేరుకున్నట్లు ట్రాన్స్‌కో సీఎండీ వెల్లడించారు. ఈ ఏడాది ఈ సీజన్‌లో 15,573 మెగావాట్లకు విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. గత ఏడాది ఇదే సీజన్‌లో అత్యధికంగా 14,816 మెగావాట్ల వినియోగం నమోదైందన్నారు.గత ఏడాదితో పోలిస్తే ఇది 5.11 శాతం అధికమన్నారు. అత్యధికంగా మార్చి 14న 308.54 మిలియన్ యూనిట్లు వినియోగించినట్లు వెల్లడించారు. ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 266.14 మిలియన్ యూనిట్లు సరఫరా చేసినట్లు చెప్పారు. గత ఏడాది ఆగస్ట్ సమయంలో 250.25 మిలియన్ యూనిట్లు సరఫరా అయిందన్నారు.గత ఏడాదితో పోలిస్తే 6.35 శాతం ఎక్కువ అని వెల్లడించింది. పీక్ ఖరీఫ్ సీజన్ అయిన సెప్టెంబర్, అక్టోబర్‌లో 17 వేల మెగావాట్ల వరకు డిమాండ్ ఉండవచ్చునని పేర్కొన్నారు. వ్యవసాయంతో పాటు ఇతర వినియోగదారులకు అవసరమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు డిస్కమ్‌లు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## ఓటుకు నోటు కేసు...

# జగదీశ్ రెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

హైదరాబాద్, ఆగస్టు 29,ప్రజావినికిడి: ఓటుకు నోటు కేసుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ కేసు ట్రయల్‌ను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అయితే విచారణకు స్పెషల్ ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు తెలిపింది.ఓటుకు నోటు కేసును విచారించే ఏసీబీ (హోంశాఖ) ముఖ్యమంత్రి పరిధిలో ఉందని పిటిషనర్ (జగదీశ్ రెడ్డి) కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. కేసు ట్రయల్‌పై అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వ కౌంటర్ అఫిడవిట్‌లో వైఖరి మారిందని జగదీశ్ రెడ్డి న్యాయవాది కోర్టుకు తెలిపారు.ఈ కేసులో ఎలాంటి విచారణ జరగడం లేదని పేర్కొన్నారు. కేసులో నిందితులుగా సీఎం, హోంమంత్రి ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలోనూ సీఎం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని, పోలీసుల సంగతి తేలుస్తామని వ్యాఖ్యలు చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అపోహలతో విచారణను బదిలీ చేస్తే న్యాయవ్యవస్థపై నమ్మకం లేనట్లే అవుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని... తమకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని ధర్మాసనం పేర్కొంది. స్వతంత్ర ప్రాసిక్యూటర్‌ను నియమిస్తామని, అందరి అనుమానాలను నివృత్తి చేసేందుకు ఈ ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు వెల్లడించింది.

# కవితకు బెయిల్‌పై వ్యాఖ్య.. రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్, ఆగస్టు 29,ప్రజావినికిడి:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు గురువారం ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం ఓటుకు నోటు కేసుపై విచారణ సందర్భంగా పిటిషనర్ జగదీశ్ రెడ్డి తరఫున ఆయన న్యాయవాది వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ తీర్పుపై చేసిన వ్యాఖ్యలను కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు.బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం వల్లే, కవితకు బెయిల్ వచ్చిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు సీరియస్‌గా తీసుకుంది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడటమా? అని ప్రశ్నించింది. జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని సుప్రీం బెంచ్... ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తప్పుబట్టింది. సీఎం చేసిన వ్యాఖ్యలు... ప్రజల మెదళ్లలో అనుమానాలకు తావిస్తుందన్నారు. తమ ఆదేశాలపై విమర్శలు వచ్చినా తామేమీ బాధపడమని, కానీ తాము తమ అంతరాత్మ ప్రకారమే విధులను నిర్వర్తిస్తుంటామని పేర్కొంది.సీఎం అంటే బాధ్యతగా ఉండాలని, ఇలా మాట్లాడటం సరికాదని పేర్కొంది. కోర్టు తీర్పులను రాజకీయాల్లోకి లాగడం మంచిది కాదని పేర్కొంది. “రాజకీయ నాయకులను సంప్రదించి మేం ఆదేశాలు ఇస్తామా? ఎవరి వ్యాఖ్యలనూ పట్టించుకోం.. మా విధిని నిర్వహిస్తాం... ప్రమాణపూర్వకంగా పని చేస్తాం. ఎవరి పనుల్లోనూ జోక్యం చేసుకోం. సర్వోన్నత న్యాయస్థానం అంటే గౌరవం లేదా? వ్యవస్థల పట్ల గౌరవం ఉండాలి. ఇలాంటి అభిప్రాయం ఉంటే ఓటుకు నోటు కేసు విచారణను రాష్ట్రం బయటే నిర్వహిద్దాం” అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం తీవ్రంగా వ్యాఖ్యానించింది.

# ఫాంహౌస్ లో భావోద్వేగం...

## కవితను ఆప్యాయంగా హత్తుకున్న కేసీఆర్



హైదరాబాద్, ఆగస్టు 29,ప్రజావినికిడి:
ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై జైలు నుంచి బయటకు వచ్చారు. దాదాపు ఐదున్నర నెలల పాటు ఆమె ఢిల్లీలోని తీహార్ జైల్లో గడిపారు. నిన్ననే హైదరాబాద్ కు చేరుకున్న కవిత ఈరోజు ఎర్రవల్లిలో ఉన్న ఫామ్ హౌస్ కు వెళ్లారు. ఫామ్ హౌస్ లో తన తండ్రి పాదాలకు నమస్కరించి, ఆయన చేతికి ముద్దు పెట్టారు. కొన్ని నెలల పాటు తన కూతురు జైల్లో ఉండటంతో తల్లడిల్లిపోయిన కేసీఆర్... ఆమెను చూడగానే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని హత్తుకున్నారు. కూతురును చాలా రోజుల తర్వాత చూసిన ఆనందం ఆయన ముఖంలో కనిపించింది. ఈ సందర్భంగా కవిత భర్త అనిల్, కుమారుడు కూడా అక్కడ ఉన్నారు. కవిత రాకతో ఎర్రవెల్లిలోని ఫాంహౌస్ కోలాహలంగా మారింది. 10 రోజుల పాటు ఫాంహౌస్ లోనే కవిత విశ్రాంతి తీసుకోనున్నారు. బెయిల్ పై కవిత విడుదల కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో సంతోషం నెలకొంది. మరోవైపు తనను కలిసేందుకు ఎవరూ ఫామ్ హౌస్ కు రావద్దని కవిత విన్నవించిన సంగతి తెలిసిందే.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 30 ఆగష్టు 2024

# అనురాగ్ యూనివర్సిటీ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఆగస్ట్ 29: మేడ్చెల్ జిల్లా ఘట్కెసర్ పరిధిలోని సర్వే నెంబర్ 813లో హైడ్రా పరిధిలోని అక్రమంగా నిర్మించిన అనురాగ్ యూనివర్సిటీ ,బహుళ అంతస్తులను,అలాగే చెరువును ఆక్రమించి నిర్మించిన నీలిమ మెడికల్ కళాశాల,నీలిమ హాస్పిటల్ లపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాంధీ నాయక్ హైదరాబాద్ లోని బుద్ధ భవన్ లో హైడ్రా కమిషినర్ ఏవి రంగనాధ్ ను కలిసి మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా గాంధీ నాయక్ మాట్లాడుతు ఈ నిర్మాణలపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పరశు రాం,రవి నాయక్,గణేష్ నాయక్,వికె రంగారెడ్డి, వెంకన్న ,వెంకట్ రెడ్డి,గిరి,శ్యాం ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి కి వినతి పత్రం..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు నాయకత్వాన మున్సిపల్ రాష్ట్ర కార్యదర్శి కే.ఏసురత్నం ఏఐటియుసి అధ్యక్షులు ఎం.డి యూసుఫ్ కార్యదర్శి, స్,బాలరాజు కే స్వామి,గురువారం రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి మున్సిపల్అన్ని రంగాల్లోపనిచేస్తున్నటువంటి అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,పర్మినెంట్ చేసేదాకా కనీస వేతనం 26 వేల వేతనలు ఇవ్వాలని,రిటైర్మెంట్ మరియు మరణించిన వారి స్థానంలో వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఖాళీలను భర్తీ చేయాలని కోరినారు. అదేవిధంగా జనాభాకు అనుగుణంగా జిహెచ్ఎంసిలో అలాగే, రాష్ట్రములోని అన్ని మున్సిపాల్టీ లలో కార్మికులను ఖాళీలను భర్తీ చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.పై విషయంపై సీఎం స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఈ మెసేజ్ పంపుతామని అన్నారు ఆయా శాఖలకు సంబంధిత అధికారులతో చర్చించాలని నాయకత్వానికి సూచించడం జరిగింది.

# 83 మంది డీటీలకు తహశీల్దార్లుగా పదోన్నతి...

### తమ కృషి ఫలిచిందన్న తెలంగాణ తహశీల్దార్ల సంఘం...
### సీఎం..రెవెన్యూమంత్రి సీసీఎల్ఏకు ధన్యవాదాలు తెలిపిన
### టీజీటీఏ అధ్యక్షులు ఎస్ రాములు..



ప్రజావినికిడి,(హైదరాబాద్):ఆగస్టు 29: రాష్ట్రంలో మరో 83 మంది డిప్యూటీ తహశీల్దార్లకు ప్రభుత్వం తహశీల్దార్లుగా పదోన్నతి కల్పించింది. తెలంగాణ ఉద్యోగుల చైర్మన్ లచ్చిరెడ్డి అలాగే టీజీటీఏ కృషి ఫలితంగానే డీటీలకు తహశీల్దార్లుగా పదోన్నతి ప్రభుత్వం కల్పించిందని తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) హర్షం వ్యక్తం చేసింది.గతంలో కూడా పదోన్నతులను ఇప్పించిన చరిత్ర టీజీటీఏకే ఉందన్నారు.ఈ మేరకు తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాములు,ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రటరీ జనరల్ ఫూల్సింగ్ చౌహాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధ, సీఎం రేవంత్రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డికి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్కి,తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ఒకేసారి 83 మంది డీటీలకు పదోన్నతి కల్పించడం గర్వించదగిన విషయంగా పేర్కొన్నారు.ఎన్నో ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురు చూసే డీటీలకు తహశీల్దార్లుగా అవకాశం కల్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ ట్రాప్..

### లక్ష రూపాయలు లంచం...

ప్రజావినికిడి,(మేడ్చల్):
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో అసిస్టెంట్ రిజిస్టర్ కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్ రాజ్ లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు..మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో కొనసాగుతున్న ఏసీబీ సోదాలు..



# మీర్ఖాన్ పేట గ్రామంలో బోనాల ఉత్సవాలులో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్

ప్రజావినికిడి,(మీర్ఖాన్పేట):
మీర్ఖాన్ పేట గ్రామంలో గ్రామ దేవతలకు మహిళలు ఘనంగా బోనాలు సమర్పించారు శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు డప్పు చప్పులతో ఊరు వాడ బోనాలతో ఊరేగింపుగా తరలి వెళ్లి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ జరుపుకుంటామని పిల్ల పాపలతో కుటుంబాలతో కలిసి వెళ్లి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకుంటామని మా గ్రామ ప్రజలందరినీ చల్లగా దీవించాలని అమ్మవారిని వేడుకుంటామని పచ్చని పంటలతో రైతులు చల్లగా ఉండాలని ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని మా ఊరి గ్రామ దేవతలని మొక్కుకుంటామని తెలిపారు.ఈ




కార్యక్రమంలో కాకి రాములు ముదిరాజ్, జ్యోతి చంద్రశేఖర్ గుప్తా,సిర్ర సాయిలు, ఢిల్లీ కృష్ణ,చాకలి జనార్ధన్,దండి కృష్ణ. కాకి సత్తయ్య. ఆలూరి జంగయ్య.గుండు రామచంద్రి. నరసింహారెడ్డి,కొర్ని జంగయ్య,కాకి సంతోష్,కాకి శంకర్ గ్రామ ప్రజలు మహిళలు యువకులు పాల్గొన్నారు.



# "ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తా"

### సోమరామ్మోహన్ గుప్త..

ప్రజా వినికిడి, (సికింద్రాబాద్):
ప్రజల సమస్యలపై ఎల్లవేళల దృష్టి సారిస్తానని ద నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ సోమ రామ్ మోషన్ గుప్త అన్నారు.సికింద్రాబాద్ సీతాఫల్ మండి ఎన్ఎఫ్ఎచ్ఆర్సీ రాష్ట్ర కార్యాలయంలో ద నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ గా సోమ రామ్ మోషన్ గుప్త పదవీ బాధ్యతలు చేపట్టారు.వీరితో పాటు సౌత్ ఇండియా ఇంచార్జ్ స్రవంతి, తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుభద్రలు కూడా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ చైర్మెన్ అండ్



ఫౌండర్ సాయి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం నేషనల్ చైర్మెన్ అండ్ ఫౌండర్ సాయి రమేష్ మాట్లాడుతూ తాను కూడా ఎన్ఎఫ్ఎచ్ఆర్సీలో మెంబరుగా చేరీ అంచెలంచెలుగా ఎదిగానన్నారు. ఆ తరువాత ఆర్గనైజర్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టానన్నారు.ఈ రోజు ఈ స్థాయికి రావడానికి ముఖ్య కారణం తన గురువు బీజీఎం రెడ్డి అని గుర్తు చేశారు. ఎన్ఎఫ్ఎచ్ఆర్సీలో చురుకుగా పనిచేసినందుకు ఈ ప్రత్యేకత లభించిందన్నారు.ప్రతి ఒక్కరూ కష్టపడి సంస్థను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం ద నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ సోమ రామ్ మోషన్ గుప్త మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి అను నిత్యం ప్రజుల సమస్యలపై దృష్టి సారించి ఎల్లవేళల తోడు ఉంటానని తెలిపారు.ప్రతి ఒక్కరూ తనకు సహకరించినవారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎచ్ఆర్సీ అధ్యక్ష,కార్యదర్శులు, మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న జిల్లా పరిషత్ జూనియర్ అసిస్టెంట్ కారుణ్య నియామకాలు చేపట్టాలి..

ప్రజావినికిడి, (నాంపల్లి) :
దీర్ఘ కాలికంగా పెండింగ్ లో ఉన్న జిల్లా పరిషత్ జూనియర్ అసిస్టెంట్ కారుణ్య నియామకాలను చేపట్టాలని టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేనీ (ముజిబ్), రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లను నాంపల్లి టీఎన్జీవో కార్యాలయంలో ఉద్యోగులు కలిసి విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ కారుణ్య నియమకాల ప్రక్రియ గురించి ప్రభుత్వానికి ఎన్నోమార్లు విన్నవించామని తెలిపారు.జీవో నెం 79 ద్వారా జిల్లా పరిషత్ లో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రం ఇప్పటివరకు నోడల్ అధికారిగా ఉన్న జిల్లా పరిషత్ సీఈవో



అవడం వల్ల ఆలస్యం అవుతుందన్నారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ వారు జీవో 79 ఆధారంగా ఇతర డిపార్ట్మెంట్లో అభ్యర్థులను సూపర్ న్యూమరరీ పోస్టులు కల్పించినట్లు జిల్లా పరిషత్ వారికి కూడా ఈ విధానం ద్వారా ఉద్యోగ అవకాశము కల్పించాలని ప్రభుత్వానికి సచివాలయంలో ఫైలు సిద్ధమై సీఎం దగ్గర ఉందన్నారు.తక్షణమే స్పందించి తమను ఆదుకోవాలని ఉద్యోగులు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, ముజీబ్ లు మాట్లాడుతూ,సీఎం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీనిచ్చారు. నియామక పత్రం ఇచ్చిన వారిలో బి.భాగ్య, ఆర్.నాగమణి, ఎస్.భరత్,కే.సంతోష్, ఎన్.రాహుల్,పీ విజయారెడ్డి, ఎన్.శ్రీకృష్ణ,పి.శ్రీ కుమార్,బి.కిరణ్ కుమార్,మిరాజ్, రామకృష్ణ,బి.రమేష్, ఎం.సాయి కృష్ణ, ఆర్.శ్రీకాంత్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ మునిసిపాలిటీ సాధారణ సర్వ సభ సమావేశం..

### హాజరైన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్..






ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ గండిమైసమ్మలోని పురపాలక కార్యాలయంలో గురువారం పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అధ్యక్షతన జరిగిన సాధారణ సర్వ సభ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రణాళిక పద్ధతిలో పనులను పూర్తి చేయాలని అధికారులను వారు సూచించారు. మునిసిపాలిటీలోని డ్రైనేజీ,మంచినీటి, ఫాగింగ్,రోడ్లు, అంతర్గత రోడ్లు మరియు తదితర అంశాలపై చర్చించారు.అనంతరం పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందిన తరువాత మొదటి సారిగా కౌన్సిల్ సమావేశానికి హాజరైన సందర్భంగా కౌన్సిల్ సభ్యులందరూ వారిని శాలువాలతో సత్కరించారు.
నూతనంగా మున్సిపల్ శాఖ ఏఈ గా బాధ్యతలు చేపట్టిన సురేందర్ నాయక్ ని శాలువాతో సత్కరించారు. మరియు నిజాంపేట్ కు బదిలీపై వెళ్లిన ప్రవీణ్ కుమార్ కి వీడ్కోలు పలికి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కమీషనర్ సత్యనారాయణ, యంఆర్ఓ మతీన్, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, గోపాల్ రెడ్డి, జక్కుల క్రిష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్,ఆనంద్ కుమార్,రమాదేవి, రాము గౌడ్,మహేందర్ యాదవ్,కోల సాయి బాబా,మైసిగారి సుజాత వెంకటేష్, ఎల్లుగారి సత్యనారాయణ, శివనురి నవనీత మల్లేష్, నర్సింగం భారత్,పీసరి బాలమణి కృష్ణా రెడ్డి, బెంబడి వనితా బుచ్చిరెడ్డి,శామీర్ పేట సంధ్యా హనుమంత్ రావు,మాదాస్ వెంకటేష్, అర్కల అనంత స్వామి, జోసెఫిన్ సుధాకర్, ఆర్.వో సునంద,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ మెడికల్ మరియు పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ H1 ఆధ్వర్యంలో

# ఎన్ హెచ్ ఎం, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం..

## అధ్యక్షత వహించిన సాయి రెడ్డి.. వివరాలు ప్రకటించిన రాజశేఖర్..

ప్రజావినికిడి,(కోటి):ఆగస్టు 29: తెలంగాణ మెడికల్ అలాగే పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్ హెచ్ ఎం, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి అధ్యక్షత వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వైద్య ఆరోగ్య శాఖ నందు గత 20 సం. గా కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ పద్దతిలో ఎన్ హెచ్ ఎం అలాగే వివిధ షీమ్ లలో పనిచేస్తున్న ఏ ఎన్ ఎం పి హెచ్ ఏ (ఎఫ్) ల సర్వీస్ క్రమబద్ధీకరణ తో పాటు రోజువారీ పనుల్లో వారు ఎదుర్కొంటున్న పని వత్తిడి ఇతర స్థానిక సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారం చేస్తామని తెలియ జేశారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు జి.రాజశేఖర్ మాట్లాడుతూ,పిహెచ్సి లలో ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా కేసులు పెద్ద సంఖ్యలో నమోదు అవుతున్న పరిస్థితి లలో ఎంపిహెచ్ డబ్ల్యు (ఎఫ్) లను ఫీల్డ్ లోనే పని చేయనివ్వాలని, ఓపి డ్యూటీ లకు దూరంగా ఉంచాలని అధికారులను కోరారు. రౌండ్ ది క్లాక్ పిహెచ్ సి/యుపిహెచ్ సి ల్లో నర్సింగ్ ఆఫీసర్లు ఎక్కువ సంఖ్యలో ఖాళీ లు ఉండడం వల్ల ఓపి మరియు ఇతర డ్యూటీ లకు ఎం పి హెచ్ ఏ (ఎఫ్) లను వినియోగించడం వల్ల ఫీల్డ్ లో వారి విధులు నిర్వహించ లేక పని వత్తిడి కి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్హెచ్ ఎం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ అలాగే వివిధ షీమ్ లలో పనిచేస్తున్న ఎం పి హెచ్ ఏ (ఎఫ్) లను ఎలాంటి వ్రాత పరీక్ష లేకుండా సర్వీస్ లు క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్టం లో పెరిగిన జనాభా లెక్కల ప్రకారం ప్రతి 5 వేల జనాభా కు ఒక ఆరోగ్య ఉప కేంద్రం, ప్రతి 20వేల జనాభా కు పిహెచ్సి శాంక్షన్ చేయాలని తద్వారా ప్రజారోగ్య విభాగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.వైద్య ఆరోగ్య శాఖ లో పెద్ద సంఖ్యలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ లు దోచుకుంటున్నాయని , కనీసం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్టు విధానం లోనికి మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఎన్హెచ్ఎం లో 510 జీవో ద్వారా జీతాలు పెంచడానికి వీలు కాని క్యాడర్ లకు క్యాడర్ ఫిక్షేషన్ చేయాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ లో అనేక నూతన విధానాలకు శ్రీకారం చుడుతున్న ప్రజాప్రభుత్వం కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఉద్యోగ భద్రత,వారి కుటుంబాలకు బరోసా దిశగా మార్గం చూపాలని సమావేశం అభిప్రాయపడింది.



## బీసీ డిమాండ్ల సాధనకై నిర్వహించిన

### అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్న తెల్ల హరికృష్ణ

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): పంచాయితీ రాజ్, మున్సిపాల్ ఎన్నికలలో బి.సి రిజర్వేషన్లు 20 నుంచి 42 శాతంకు పెంచాలని ఇతర బి.సిడిమాండ్ల సాధన కొరకు అఖిలా పక్ష సమావేశం లాల్ కృష్ణ ఆధ్వర్యంలో సెంట్రల్ కోర్టు హోటల్, లక్డికపుల్, హైదరాబాద్,ఆగస్టు 28వ తారీకు గురువారం నిర్వహించిన కార్యక్రమానికి జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, మాజీ మంత్రివర్యులు వి.హనుమంతరావు, మధుసూదనాచారి ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న,రమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వీరితోపాటు గుజ్జ కృష్ణ,గుజ్జ సత్యం,కూకట్ పల్లి వాస్తవ్యులైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ,పృధ్వి, రమాదేవి,భద్ర, ఉదయ్,కోటేశ్వరి తదితరులు సమావేశంలో పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు,అన్ని కుల సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు,వక్తలు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాల గడుస్తున్న మన బీసీలకు గత ప్రభుత్వంలో గాని ప్రస్తుత ప్రభుత్వంలో గాని బీసీలకు న్యాయం జరగట్లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ, పంచాయతీ రాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 20 నుంచి 42 శాతంకు పెంచకుండా ఎలక్షన్లకు వెళ్తే ఎలక్షన్లను జరగకుండా అడ్డుకుంటామని, రాష్ట్రాన్ని అగ్నిగుణంగా మారుస్తామని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను హెచ్చరించడం జరిగింది.




## ముఖ్యమంత్రి సహాయనిధి పథకం

# పేద ప్రజలకు ఒక వరం..

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని అందజేసిన..టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిత్యము పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి వైద్య ఖర్చులకు అవసరమైన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి పథకము ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వము కాంగ్రెస్ నాయకులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి యొక్క సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ ప్రజల యొక్క సమస్యలను తీరుస్తారని తెలియజేశారు.

### నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై...

## హైడ్రా తరహా చర్యలు తీసుకోవాలి...

### : బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్...

ప్రజావినికిడి, (హైదరాబాద్)ఆగస్టు 29, ఇంటర్మీడియట్ బోర్డు నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా ఫీజుల దోపిడే ఏకైక లక్ష్యంగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న నారాయణ,చైతన్య, రిసోనేన్స్,శ్రీ గాయత్రి వంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలను తీసుకోవాలని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న విద్యాసంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో స్పష్టం చెయ్యాలని ఆయన నిలదీశారు. ప్రస్తుతం హైదరాబాద్ లో " హైడ్రా " పేరుమీద ఎలాగైతే అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారో, నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై కూడా అదేవిధమైన చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. విద్యాసంస్థల అధినేతలు కేవలం సంపాదనే లక్ష్యంగా విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తున్నారని, కానీ విద్యా ప్రమాణాలను మాత్రం తుంగలో తొక్కుతున్నారని ఆయన దుయ్యబట్టారు. విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చని విద్యాసంస్థలపై సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ కుమార్ కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు విద్యార్థులపై, తల్లిదండ్రులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే హైడ్రా మాదిరిగా ఒక కమిషన్ ఏర్పాటు చేసి అక్రమ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం కూడా కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకుంటానని లోపాయికారి ఒప్పందం చేసుకొని కోట్ల రూపాయల రూపాయలను దండుకున్నదని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.



### అనునిత్యం ప్రజా సేవలో ఎమ్మెల్యే...



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సామాన్య ప్రజలు,పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్థానికంగా నెలకొన్న సమస్యలను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకొచ్చారు.వాటిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

## ఆటోనగర్ లో తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీ యజమానుల సంఘం సమావేశం..



ప్రజావినికిడి,(హయత్ నగర్):ఆటోనగర్ లో తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీ యజమానుల సంఘం సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీ యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మీడియాతో మాట్లాడుతూ,ఇసుక రీచ్ లలో అక్రమ వసూల్ని అరికట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోదాం అన్నారు అనంతరం నూతన తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీ యజమానుల సంఘం జనరల్ సెక్రెటరీ గా నొప్పిడి శ్రీనివాస్ రెడ్డినీ నియామకం జరిగిందినీ,లారీ యజమానులకు ఎలాంటి సమస్య వచ్చినా కూడా అందరూ ముందుండి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే విధంగా అందరు కృషి చేయాలని,సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం లారీ యజమానుల సమస్య లే ఎజెండా గా ముందుకు సాగాలి అన్ని చెప్పడం జరిగింది..నేను నా వంతు గా నిరంతరం సమస్యలపై పోరాటం చేస్తాను అని నా ఈ నియామకం కి సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూన్నాను ఈ కార్యక్రమం లో చెరుకు మధు గౌడ్, సుర్వి శేఖర్ పందుల యాదగిరి గౌడ్,నాది బద్రి గౌడ్ శ్రావణ్ గౌడ్ సుర్వి శేఖర్ గౌడ్ పెద్దగోని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## ఆసుపత్రి.. పాఠశాల భవనం మంజూరు చేయాలని వినతి..

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కోరిన తాజా మాజీ ఎంపీపీ మంచంపల్లి ప్రియాంక శివశంకర్ గౌడ్..

ప్రజావినికిడి,(నందిగామ): నందిగామ మండలం కన్హా శాంతి వనంలో నూతనంగా నిర్మించిన వెల్ నెస్ సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాజా మాజీ ఎంపీపీ మంచంపల్లి ప్రియాంక శివశంకర్ గౌడ్ గురువారం అందజేశారు. చేగూర్ శివారులో సింబియాసిస్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం,కన్హా శాంతి వనంలోని అతిపెద్ద ధ్యాన మందిరం,15 గ్రామాలు,పదివేలకు పైగా జనాభా ఉండడంతో ప్రజల సౌకర్యార్థం 30 పడకల ఆసుపత్రి, నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని కోరారు.






To,
The Mallu Bhatti Vikramarka,
Deputy C.M. of Telangana,

Sub: [REQUEST FOR FINANCIAL ASSISTANCE]

Respected Sir,

I Ex MPP OF Nandigama Mandal Manchanapally Priyanka Shiva Shankar Goud, Residing in Chegur Village We Have World Famous Meditation Center Here (Kanha Shanthi Vanam) Having Population More than 10,000 Population and 15 Villages Sorrounding Here and we Have Symbiosis University and we have 50 Years old School Building in our Area and we Don't Have Proper Hospital in our Area, So Kindly Please Sanction School Building and Hospital for Poor People.

Please do The Needfull.

Thank you for your time and consideration.

Your's Faithfully,
Ex.Mpp -M. Shivashankar Goud
Mpp – M.Priyanka Goud
Ph no : +91 97031 18999

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో అవినీతి..

### చెక్కుకు రూ.10వేల చొప్పున రెవెన్యూ సిబ్బంది వసూలు..

### : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్.

ప్రజావినికిడి,(బంజారాహిల్స్): కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఖైరతాబాద్ మండలం రెవెన్యూ సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోపించారు. లబ్ధిదారుల వద్ద చెక్కుకు రూ.10 వేల చొప్పున వసూలు చేస్తున్నారన్నారు. నవోదయకాలనీలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ శాఖలో అవినీతి లీలలు వెలుగులోకి వస్తాయనే ఉద్దేశంతో అధికారులు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ విషయంలో ప్రొటోకాల్ను విస్మరిస్తున్నారని పేర్కొన్నారు.రెండు డివిజన్లకు చెందిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మాత్రమే పంపిణీ చేయాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని, అధికారులు దీన్ని విస్మరిస్తున్నారన్నారు.తాజాగా లబ్ధిదారులకు రాజ్యసభ సభ్యుడు అనిల్కుమార్ యాదవ్తో రహ్మత్నగర్లో పంపిణీ చేయాలని నిర్ణయించామని చెప్పారు.కానీ అధికారులు ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ను తప్పుదోవ పట్టించేలా తప్పుడు సమాచారం ఇచ్చి ఖైరతాబాద్ మండల కార్యాలయంలో ఏర్పాటు చేశారని తెలిపారు.రెవెన్యూ సిబ్బంది అవినీతి బాగోతాలపై త్వరలో ఆధారాలతో కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో కార్పొరేటర్లు దేదీప్యరావు, రాజ్కుమార్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగు అధికార భాష దినోత్సవం..

ప్రజావినికిడి,(ఖైరతాబాద్): ఖైరతాబాద్ ఆనంద్ నగర్ కాలనీ లోసెయింట్ జోసెఫ్ కాన్వెంట్ స్కూల్ ఆధ్వర్యంలో తెలుగు భాష అధికార దినోత్సవాన్ని నిర్వహించారు.పిల్లల చేత జాతీయ అలాగే స్వతంత్ర సమరయోధుల అలాగే గిడుగు రామ్మూర్తి వేషధారణలో పిల్లలు అలరించారు.మన తెలుగు భాష గొప్పదనం గురించి ఘనంగా పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమాన్ని శ్రీమతి శిరీష జతన్ ప్రిన్సిపాల్ నిర్వహించారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# హైటెక్స్ లో ఘనంగా ప్రారంభమైన ఎలక్ట్రిక్ ఎక్స్పో...

**ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు...**
**ఒక వెయ్యి బిలియన్ డాలర్లు దాటిన కేబుల్ ఇండస్ట్రీ...**
**ఆశ్చర్యం వ్యక్తం చేసిన మంత్రి దుద్దిల్ల...**
**శుభ పరిణామం అని స్వాగతించిన మంత్రి...**







ప్రజావినికిడి, (హైదరాబాద్):ఆగస్టు 29,
పరిశ్రమలు,ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కొత్త టెక్నాలజీ ఏదైనా వచ్చినా దాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా మార్చడమే ముఖ్యమని అన్నారు. హైటెక్స్‌లో గురువారం ఇక్కడ జరిగిన మూడు రోజుల ఎలక్ట్రిక్ ఎక్స్‌పో ఐదవ ఎడిషన్‌కు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీధర్ బాబు మాట్లాడుతూ, భారతదేశంలో వైర్ మరియు కేబుల్ పరిశ్రమ 1093 బిలియన్ డాలర్ల పరిశ్రమ అని చెప్పడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు.ఇండస్ట్రీ ఇంత పెద్దది అవుతుందని ఊహించలేదు. అగ్రస్థానంలో ఈ పరిశ్రమ వృద్ధిలో ప్రత్యక్షంగా 14.5 శాతం పెరుగుదల ఉంది,ఇది దాని చైతన్యాన్ని తెలియజేస్తుంది. వైరింగ్ మరియు కేబుల్ లేకుండా నిర్మాణం జరగదని మరియు అందువల్ల వైరింగ్ మరియు కేబుల్ నిర్మాణంలో ముఖ్యమైన అంశాలు అని పేర్కొంది.వివిధ స్టాల్స్‌ను సందర్శించినప్పుడు తాను చూసిన గ్రీన్ కేబుల్ మరియు వైరింగ్ సాధారణ వినియోగంలో 20 శాతం కంటే తక్కువ విద్యుత్ వినియోగం ఉంటుందని కంపెనీలను కోరారు, అందువల్ల ప్రత్యేకంగా విద్యుత్ వినియోగాన్ని తగ్గించగల సాంకేతికతను కంపెనీలను అనుసరించాలని ఆయన కోరారు.అది సమాజానికి ఎంతో సహాయం చేస్తుంది. కంపెనీలను తగ్గించాలని తాను కోరడం లేదని, అయితే విద్యుత్ వినియోగాన్ని తగ్గించే సాంకేతికతను నిర్ధారించాలని తాను కోరడం లేదని ఆయన అన్నారు. భారీ శిలాజ ఇంధనాలు ఉన్నందున విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి అవసరం. విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి అత్యాధునిక సాంకేతికతలు మరియు విద్యుత్తును తగ్గించడానికి కేబుల్స్ ఉంటే ప్రభుత్వం అటువంటి పరిశ్రమను ప్రోత్సహించడానికి ఇష్టపడుతుంది మరియు ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహకాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తుందని మరియు ఈ సాంకేతికతలు రాష్ట్రానికి వస్తాయని హామీ ఇచ్చారు. విద్యుత్తు పొదుపుపై ??ఉద్ఘాటిస్తూ, సామాన్యులకు విద్యుత్ ఖర్చును తగ్గించడంతోపాటు విద్యుత్తును ఆదా చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా ప్రజాస్వామ్యీకరణ ముఖ్యమని,ప్రతి పౌరుడు సాంకేతికతను సద్వినియోగం చేసుకునేలా సాంకేతికతను పౌరులకు,దేశ ప్రజలకు పంచడం ముఖ్యమని తాను నమ్ముతున్నానని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఔచిత్యాన్ని ప్రజాస్వామ్యం చేయకపోతే రాబోయే కాలంలో ప్రభుత్వం కొత్త ఆవిష్కరణలను నిర్వీర్యం చేసేలా చూడాలని ఆయన అన్నారు.మనం సంక్షేమం కోసం వచ్చామా అని చాలా మంది ఆశ్చర్యపోతారు "అవును మేము సంక్షేమం కోసం ఇక్కడ ఉన్నాము,అదే సమయంలో మేము రాష్ట్ర అభివృద్ధి కోసం చూస్తున్నాము" అని ఆయన అన్నారు. తెలంగాణలో ఏర్పాటైన ఓఆర్ఆర్, ఇంటర్నేషనల్ ఎయిపోర్ట్ మెట్రో రైల్, ఇండస్ట్రియల్ స్పేసెస్ వంటి సౌకర్యాల గురించి కూడా ఆయన మాట్లాడుతూ,హై ఎండ్ టెక్నాలజీ అయినా,కోర్ ఇంజినీరింగ్ సెమీ కండక్టర్ల అయినా కేబులింగ్, వైరింగ్ యూనిట్లు వచ్చి పెరిగేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రం.తెలంగాణ ప్రభుత్వంతో సహకరించాలని ఆయన కోరారు. మేక్ ఇన్ తెలంగాణ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని సి.శేఖర్ రెడ్డి జాతీయ వైస్ చైర్మన్ సిఐఐ ఐజిబిసి సూచనను ప్రస్తావిస్తూ, దీని కోసం సిఐఐ పని చేయడానికి సిద్ధంగా ఉందని మంత్రి చెప్పారు. అప్ మరియు పిన్ నుండి ప్రతి ఒక్కటి తెలంగాణలోనే ఉత్పత్తి అవుతున్నాయని చూస్తుంది మరియు తెలంగాణ నుండి మరిన్ని కంపెనీలు రాబోయే ప్రదర్శనలలో మరియు మేక్ ఇన్ తెలంగాణ కాన్సెప్ట్‌లో పాల్గొనేలా చూస్తుంది.

ఈ సందర్భంగా 12 జోన్లలో తెలంగాణను ప్రకటించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ,రాష్ట్ర ప్రభుత్వం జోడించిన మరో ఆభరణమని,ఈ జోన్లలో కర్బన ఉద్గారాలు సున్నాగా ఉండేలా చూస్తామన్నారు.

అమీర్ అలీఖాన్ ఎమ్మెల్సీ అలాగే SIASAT డైలీ ఎడిటర్ మాట్లాడుతూ హైదరాబాద్ భారతదేశానికి గుండెకాయ అని, హైదరాబాద్‌లో నాల్గవ నగరం రాబోతోందని, ఇది స్వాగతించదగినదని అన్నారు. వచ్చే నెలలో ఏఐ ఎగ్జిబిషన్ జరుగుతుందని,ఏరో స్పేస్‌తో పాటు ఐటీ, రియల్ ఎస్టేట్‌కు తెలంగాణ కేంద్రంగా ఉందని,పరిశ్రమకు అత్యంత అనుకూలమైన వాతావరణాన్ని అందించే ఫార్మా కంపెనీల హబ్‌గా ఉందని,పరిశ్రమలు తెలంగాణకు రావాలని పిలుపునిచ్చారు. మరియు దానిలో భాగం అవ్వండి.

అంతకుముందు శేఖర్ రెడ్డి జాతీయ వైస్ చైర్మన్ CII IGBC మేక్ ఇన్ తెలంగాణ కార్యక్రమం గురించి మాట్లాడారు,దీని కోసం CII దీనిని నిర్వహించనుంది. CREDAI ప్రెసిడెంట్ హైదరాబాద్ చాప్టర్ రాజశేఖర్ రెడ్డి కూడా కేబుల్ మరియు వైర్ పరిశ్రమ నిర్మాణంతో ఎలా కలిసిపోవచ్చనే దాని గురించి మాట్లాడారు.

సురేష్ జైన్ ప్రెసిడెంట్ SETA,సిద్ధార్థ్ కెవ్వల్రమణి మరియుSETA యొక్క ఇతర కమిటీ సభ్యులు హాజరయ్యారు. అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీ అలాగే ఎడిటర్ ది సియాసత్ డైలీతో పాటు డి.శ్రీధర్ బాబుతో పాటు ప్రముఖులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్ రెస్టారెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్ రెస్టారెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి వారి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేందర్ యాదవ్, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ కోల్తూర్ మల్లేష్, ఎక్స్ కౌన్సిలర్ లక్ష్మా రెడ్డి, పాక్స్ డైరెక్టర్ జీతయ్య,బీఆర్ఎస్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శమీర్పేట్ రంగయ్య, యూత్ వైస్



ప్రెసిడెంట్ శ్రీకాంత్, నాయకులు శ్రీశైలం యాదవ్,శ్రీధర్,గణేష్, రాజు, స్థానిక నాయకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధి ఎంచుకోవడం హర్షణీయం

**: టీ టైం షాప్ ని ప్రారంభించిన:నీలం మధు ముదిరాజ్..**



ప్రజావినికిడి,(పటాన్చెరువు):ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షనియమని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.గురువారం పటాన్ చెరువు మండలం పెద్దకంజర్ల గ్రామానికీ చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు సత్యానారాయణ ఏర్పాటు చేసిన టీ టైం షాప్ ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా తమ సొంత కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు.ఎన్ఎంఆర్ యువసేన సభ్యుడు ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు.ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి,సంజీవ రెడ్డి,నరేష్ రెడ్డి, లక్ష్మణ్,యాదయ్యగౌడ్, నాగరాజు,ముత్యాలు, నాగభూషణం, లక్ష్మణ్, బాబు,విఘ్నేష్ కుమార్,శ్రీనివాస్ ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర

**త్వరలోనే వివరాలు బయట పెడతాం : మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి**

హైదరాబాద్ ఆగస్టు 29,ప్రజావినికిడి:
ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి తమవద్ద ఆధారాలు ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తామని అన్నారు. కందుకూరులో 385 ఎకరాలు సర్వే నంబర్ 9లో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి సర్వే చేస్తున్నారని.. తుక్కుగూడలో 25 ఎకరాలు సర్వే నంబర్ 895లో పేద రైతుల దగ్గర బినామీల పేరుతో తీసుకుంటున్నారని.. ముచ్చర్లలో ప్రభుత్వంలో పెద్దలుగా చలామణీ అవుతున్న తమ్ముళ్ల పీఏల పేరుమీద భూములు కొంటున్నారన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడుతానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ తగ్గిందని.. రేవంత్ రెడ్డి దగ్గర ఉండి డీకే అరుణను గెలిపించారని విమర్శించారు. మోదీతో మాట్లాడుకొని వచ్చి తెలంగాణలో బీజేపీ ఎంపీలను రేవంత్ రెడ్డి గెలిపించారన్నారు. రుణమాఫీపై తాము రిపోర్ట్ ఇస్తే




రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి ఎందుకని ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడే బాధ్యతను ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చారన్నారు. సీఎం స్థాయిలో ఉండి సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టడం నేరమని హరీశ్‌రావు అన్నారు. వక్రబుద్ధి ఉంటే అన్ని వంకరగా కనిపిస్తాయని.. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి బెయిల్ బీజేపీ ఇస్తేనే వచ్చిందా..? అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. కవిత బెయిల్ విషయంలో న్యాయం, ధర్మం గెలిచిందని.. ఈడీ, సీబీఐపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీతో పోరాటం.. కవితకు బెయిల్ వస్తే బీజేపీతో లాలూచీనా..? అంటూ నిలదీశారు. కవితకు బెయిల్ రావడాన్ని కేశవరావు స్వాగతించారన్నారు. బుద్ధ భవన్, జీహెచ్ఎంసీ కార్యాలయం నాలాపై ఉన్నాయని.. మొదట వాటిని కూల్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తమ ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి భవనాలు ఎలా కూలగొడుతారని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్, హోటల్స్, క్లబ్స్ దేని కింద ఉన్నాయని ప్రశ్నించారు. మీర్‌ఆలం, ఉప్పల్, రామంతాపూర్ చెరువులో పెద్దపెద్ద టవర్లు ఉన్నాయని.. అవన్నీ పట్టాభూములు.. వారికి పరిహారం ఇవ్వాలన్నారు. మంత్రి పొంగులేటి నివాసం నుంచి డ్రైనేజీ నీళ్లు ఎక్కడికి పోతున్నాయని.. ముఖ్యమంత్రి పరోక్షంగా తనమంత్రిని తిడుతున్నారా? అంటూ చురకలంటించారు. ప్రతిపక్షాలను టార్గె÷ట్ చేయడం మంచిదికాదన్నారు. చిత్తశుద్ధి ఉంటే హైడ్రా పరిధిలోని ఆక్రమణలు కూల్చివేయాలన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, నాలాలపై ఉన్న ఆస్తులను కూల్చివేయాలన్నారు. కాళేశ్వరం మరమ్మతుల విషయంలో నాకే అవకాశం ఇస్తామన్నారని.. నేను సిద్ధపడితే రేవంత్‌రెడ్డి తోక ముడిచారని విమర్శించారు.

## జియో వినియోగదారులకు 100 జీబీ ఉచిత స్టోరేజీ

**రిలయన్స్ 47వ వార్షిక సాధారణ సమావేశంలో ముకేశ్ అంబానీ ప్రకటన**

హైదరాబాద్, ఆగస్టు 29,ప్రజావినికిడి:ఈ ఏడాది దీపావళి నుంచి ఏఐ క్లౌడ్ స్టోరేజీ సేవలను ప్రారంభించనున్న జియో తన వినియోగదారులకు తీపి కబురు చెప్పింది. వెల్‌కం ఆఫర్ కింద యూజర్లకు 100జీబీ ఉచిత స్టోరేజీని ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు గురువారం జరిగిన రిలయన్స్ 47వ వార్షిక సాధారణ సమావేశంలో అధినేత ముకేశ్ అంబానీ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా దాదాపు 35 లక్షల మంది వాటాదారులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన.. "డాక్యుమెంట్లు, ఫొటోలు, వీడియోలు వంటి డిజిటల్ కంటెంట్‌ను జియో యూజర్లు సురక్షితంగా దాచుకునేలా జియో క్లౌడ్ స్టోరేజీని తీసుకువస్తున్నాం. వెల్‌కం ఆఫర్ కింద 100జీబీ క్లౌడ్ స్టోరేజీని ఫ్రీగా అందించాలని నిర్ణయించాం. ఇంకా అధిక మోతాదులో క్లౌడ్ స్టోరేజీ కావాలనుకునే వారికి సరసమైన ధరల్లోనే అందించడం జరుగుతుంది. ఏఐ అనేది కొందరికి మాత్రమే అందే లగ్జరీగా మిగిలిపోకూడదని మేం భావిస్తున్నాం. ఏఐ సేవలు అందరికీ అందుబాటులోకి రావాలనేదే మా ఉద్దేశం. కృత్రిమ మేధను అందిపుచ్చుకుని జియో వినియోగదారుల కోసం ఏఐ ప్లాట్‌ఫామ్ జియో బ్రెయిన్ మరింత విస్తరిస్తున్నాం. తక్కువ ధరకే ఏఐ మోడల్ సర్వీసులను అందిస్తాం" అని ముకేశ్ అంబానీ చెప్పుకొచ్చారు.

# హరీష్ శంకర్ మీద రెట్టింపు ఒత్తిడి



విడుదలకు ముందు మిస్టర్ బచ్చన్ మీద అతి నమ్మకంతో ఓవర్ అటెన్షన్ తెచ్చుకోవాలని ప్రయత్నించిన హరీష్ శంకర్ అదిప్పుడు బూమరాంగ్ లా రివర్స్ కావడంతో షాక్ తిన్న వైనం బయటికి కనిపించకపోయినా అదే వాస్తవం. మిక్స్డ్ టాకని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నప్పటికీ బాక్సాఫీస్ తీర్పు స్పష్టంగా వచ్చేసింది. ఏదో అద్భుతం జరిగితే తప్ప ఈ వీకెండ్ కలెక్షన్ల నుంచి మేజిక్ ఆశించలేం. దానికి తోడు నిర్మాత టిజి విశ్వప్రసాద్ స్క్రిప్ట్ స్టేజిలోనే పొరపాట్లు జరిగాయని, సెకండాఫ్ లో హెచ్చుతగ్గులు ఉన్నాయని ఓపెన్ గా చెప్పేయడం జరిగిందేమిటో తేటతెల్లం చేసింది. ఇక అసలు మ్యాటర్ కొద్దాం. ప్రస్తుతం హరీష్ శంకర్ మీద రెండు ఒత్తిళ్లు ఉన్నాయి. మొదటిది ఉస్తాద్ భగత్ సింగ్. ఇదీ రీమేకే. విజయ్ తేరి తెలుగులో పోలీసోడుగా వచ్చింది. థియేటర్ లో ఆడలేదు కానీ అమెజాన్ ప్రైమ్ లో బోలెడు మంది చూసేశారు. ఇప్పటికీ అందుబాటులో ఉంది. అయినా సరే ఒరిజినల్ వెర్షన్ ని గుర్తుకరానంత గొప్పగా రీమేక్ చేస్తానని పలు సందర్భాల్లో నొక్కి వక్కాణించారు. అచ్చం మిస్టర్ బచ్చన్ కు చెప్పినట్టే. అలాంటప్పుడు ఉస్తాద్ మీద కూడా పవన్ కళ్యాణ్ అభిమానుల్లో సందేహం రావడం సహజం. షూటింగ్ ఇంకా టైం ఉంది కాబట్టి స్క్రిప్ట్ ని మరోసారి పునఃసమీక్షించుకోవడం అవసరం. రెండోది రామ్ తో ప్రాజెక్టు. ది వారియర్, స్కంద, డబుల్ ఇస్మార్ట్ రూపంలో హ్యాట్రిక్ డిజాస్టర్లు చూసిన రామ్ సెలక్షన్ పట్ల ఫ్యాన్స్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తమ హీరో ఎనర్జీని చేతులారా వృథా చేస్తున్నారని దర్శకుల మీద మండిపడుతున్నారు. ఇప్పుడీ కాంబో ఉంటుందో లేదోననే అనుమానాలు కొందరిలో తలెత్తుతున్నాయి.

# రామ్ నిర్ణయం మంచే చేయనుంది



వరసగా మూడు డిజాస్టర్లు చవిచూసిన రామ్ అభిమానులు బాగా బేజారై ఉన్నారు. డబుల్ ఇస్మార్ట్ మినిమమ్ గ్యారెంటీ హిట్టనే నమ్మకంతో ఎదురు చూస్తే అది తీవ్రంగా నిరాశపరచడం జీర్ణించుకోలేకపోతున్నారు. లైగర్ గాయాలను పూర్తిగా మాన్పుతుందనుకుంటే ఇంకా రెట్టింపు చేయడం పూరి జగన్నాధ్ ఫ్యాన్స్ ని కలవరపరుస్తోంది. మంచి సీజన్, వరస సెలవులు, పోటీలో ఉన్న మిస్టర్ బచ్చన్ ఫెయిల్యూర్ ఇలా ఎన్నో అంశాలు కలిసి వచ్చినా వాడుకోలేకపోవడం ఎవరికైనా బాధ కలిగించేదే. మాస్ మూసలో పడి దారి తప్పిన ఎనర్జిటిక్ స్టార్ రామ్ కు ఒక సానుకూలాంశం కనిపిస్తోంది. డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ లో ఉండగా కథలు విని రామ్ సానుకూలంగా స్పందించింది ఇద్దరు దర్శకులకు. వాటిలో మొదటిది మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి డైరెక్టర్ మహేష్ బాబుతో. మొన్నామధ్యే లాంఛనంగా ప్రారంభమయ్యింది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ కి వెళ్లబోతోంది. రామ్ కు ఇప్పుడు సెన్సిబుల్ దర్శకుల అవసరం చాలా ఉంది. ఒకప్పటి నేను శైలజ లాంటి రొమాంటిక్ ఎంటర్ టైనర్స్ కం లవ్ స్టోరీస్ లో చూడాలని ఫ్యామిలీ ప్రేక్షకులు కోరుకుంటున్నారు. మహేష్ బాబు ఎమోషన్స్ ని ఎంత బాగా హ్యాండిల్ చేస్తాడో మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టిలో చూశాం కాబట్టి ఈసారి కూడా వినోదాత్మక చిత్రం ఆశించవచ్చు. సో రామ్ సరైన నిర్ణయం తీసుకుని సరైన ట్రాక్‌లో పడ్డాడు.



# దేవర అర్ధరాత్రి స్ట్రాటజీ అదిరింది

సరిగ్గా నెల రోజుల్లో దేవర పార్ట్ 1 విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కౌంట్ డౌన్ ముప్పై రోజులు మాత్రమే ఉండటంతో అభిమానులు ప్రమోషన్లు డిమాండ్ చేస్తున్నారు. ఎలాగూ షూటింగ్ అయిపోయింది కాబట్టి దానికి అనుగుణంగానే పబ్లిసిటీ ఎలా ఉండాలనే దాని మీద టీమ్ కసరత్తులు చేస్తోంది. దర్శకుడు కొరటాల శివ మిగిలిన ప్యాచ్ వర్క్ తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులను చూసుకుంటున్నారు. అనిరుద్ రవిచందర్ విదేశాల నుంచి రాగానే రీ రికార్డింగ్ మొదలుపెట్టాల్సి ఉంటుంది. సెప్టెంబర్ మూడో వారానికి ఫస్ట్ కాపీ సిద్ధం చేసి సెన్సార్ కు పంపాలి. లేదంటే చాలా ఒత్తిళ్లు తలెత్తుతాయి. ఇదిలా ఉండగా దేవర బెనిఫిట్ షోలకు సంబంధించి ఒక కీలక నిర్ణయం జరిగినట్టు లేటెస్ట్ అప్డేట్. ఓవర్ సీస్ తో పాటు ఇండియాలోనూ ఒకే సమయంలో మొదటి ఆట పడేలా అర్ధరాత్రి ఒంటి గంటకు ముహూర్తం నిర్ణయించినట్టుగా తెలిసింది. దీని వల్ల ఓవర్సీస్ రిపోర్ట్స్, ఇక్కడి రివ్యూస్ మ్యాచ్ అయ్యే అవకాశం ఉంటుంది. లేదంటే యుఎస్ టాక్ తీసుకుని సోషల్ మీడియాలో దాన్ని నెగటివ్ గా ప్రచారం చేసే అవకాశం లేకపోలేదు. ఒకరకంగా ఇది తెలివైన స్ట్రాటజీ. అమెరికాలో ఎన్ఆర్ఐ ప్రీమియర్ చూస్తున్నపుడే అనకాపల్లిలో తారక్ ఫ్యాన్ ఇక్కడ ఎంజాయ్ చేస్తుంటాడు. సో ఒక రకంగా తెలివైన గేమ్ ఇది. అలా అని రిస్క్ లేకుండా పోలేదు. తెల్లవారకుండానే పూర్తి టాక్ బయటికి వస్తుంది. పాజిటివ్ అయితే టికెట్లు దొరకడం దుర్లభమే. దీనికి తోడు పగటి పూట షోలలో కోత వేసుకోవాల్సి ఉంటుంది.

# సీనియర్ హీరోతో రొమాన్స్‌కు రెడీ

తన ప్రతిభతో తక్కువ కాలంలోనే ఉన్నత స్థాయికి ఎదిగిన హీరోయిన్స్‌లో ఐశ్వర్య రాజేష్ ఒకరు. నటి ఐశ్వర్య రాజేష్ ప్రస్తుతం తమిళ చిత్రసీమలో హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు.ల్లో తన ప్రతిభతో తక్కువ కాలంలోనే ఉన్నత స్థాయికి ఎదిగిన హీరోయిన్స్‌లో ఐశ్వర్య రాజేష్ ఒకరు. నటి ఐశ్వర్య రాజేష్ ప్రస్తుతం తమిళ చిత్రసీమలో హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు. నటుడు దినేష్ హీరోగా బా.రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన 'అట్టకత్తి' లో చిన్న పాత్రతో నటిగా తెరంగేట్రం చేసింది ఐశ్వర్య రాజేష్. లో ఆయన ఉద్వేగభరితమైన ప్రసంగం అభిమానులను ఆకట్టుకుంది. తెలుగు ప్రేక్షకులకు కూడా ఐశ్వర్య రాజేష్ సుపరిచితురాలే.. ఈ అమ్మడు నటించిన లు తెలుగులో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. 2018లో అరుణ్‌రాజా కామరాజ్ దర్శకత్వంలో శివకార్తికేయన్ హీరోగా ఐశ్వర్య రాజేష్ నటించిన చిత్రం 'కనా'. ఇదే తెలుగులోనూ రీమేక్ అయ్యింది. హీరోయిన్ సెంట్రిక్ కథలను ఎంచుకుని నటిస్తూ ఉంది ఈ అమ్మడు. ఈ అమ్మడి చివరి చిత్రం పులిమాడ. కరుప్పర్ నగరన్, మోహన్ దాస్, తీవర్ గులై నడుంగ వంటి తదుపరి చిత్రాలు విడుదల కానున్నాయి. వీటితోపాటు ఇప్పుడు ఈ అమ్మడు ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ కు రెడీ అయ్యింది. ఆయనే వెంకటేష్. వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తోన్న లో ఐశ్వర్య రాజేష్ వెంకీ భార్యగా నటిస్తుంది. ఇటీవలే ఈ ఇద్దరి పై ఓ రొమాంటిక్ సాంగ్ ను షూట్ చేశారు.





# సూపర్ హిట్ మూవీకి సీక్వెల్

కీరవాణి చిన్న కొడుకు సింహా హీరోగా పరిచయం అయిన సినిమా.. మత్తు వదలరా. ఇది టాలీవుడ్లో ఒక స్పెషల్ ఫిలింగా నిలిచిపోయింది. ఒక మూసలో సాగే థ్రిల్లర్ మూవీస్‌కు భిన్నంగా.. సరికొత్త కాన్సెప్ట్‌తో హాలీవుడ్ శైలిలో ప్రేక్షకులను థ్రిల్ చేసింది. అరంగేట్రంలోనే ఇలాంటి మంచి థ్రిల్లర్‌తో మెప్పించాడు రితీష్ రాణా. ఇదే సినిమాతో సింహానే కాక నరేష్ అగస్త్య అనే మరో టాలెంటెడ్ నటుడు కూడా తెలుగు తెరకు పరిచయం అయ్యాడు. ఐతే ఈ చిత్రం తర్వాత తనపై పెరిగిన అంచనాలను రితీష్ అందుకోలేకపోయాడు. తన రెండో సినిమా 'హ్యాపీ బర్త్ డే' నిరాశపరిచింది. దీంతో తర్వాత తన పేరు వినిపించలేదు. ఐతే కొంచెం గ్యాప్ తీసుకుని అతను తన అరంగేట్ర చిత్రానికి సీక్వెటల్ తీస్తున్నాడు. దీని గురించి ఈ రోజే సమాచారం బయటికి వచ్చింది. 'మత్తు వదలరా'ను నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్, క్లాప్ ఎంటర్టైన్మెంట్స్ సంస్థలే ఈ చిత్రానికి సీక్వెల్ అనౌన్స్ చేశాయి. దీని ప్రి లుక్ చాలా ఆసక్తికరంగా కనిపిస్తోంది. దొంగతనం కాదు, తస్కరించుట అంటూ తాము చేసే పనికి సంస్కారవంతమైన పేరు పెట్టుకుని వస్తున్నారు 'మత్తు వదలరా' జోడీ సింహా-సత్య. వీళ్లు ప్రొఫెషనల్ దొంగలుగా సెలక్ట్ అయిన విషయాన్ని ప్రి లుక్‌లో చూపించారు. మిగతా కాస్ట్ అండ్ క్రూ గురించి ఏమీ వెల్లడించలేదు కానీ.. 'మత్తు వదలరా'కు పని చేసిన వాళ్లే చాలామంది ఇందులోనూ భాగమై ఉంటారని భావించవచ్చు. రెండో సినిమాతో దెబ్బ తిన్న రితీష్ రాణా ఈసారి కసితో పని చేస్తాడనడంలో సందేహం లేదు. 'మత్తు వదలరా' తర్వాత సింహా సైతం వరుసగా ఫెయిల్యూర్లు ఎదుర్కొన్నాడు. ఒక్క సినిమా కూడా ఆకట్టుకోలేదు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613